క్లుప్తంగా

గండి పోశమ్మను దర్శించుకున్న తలారి


కుమారదేవంలో గండి పోశమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

కొవ్వూరు: కుమారదేవం గ్రామంలోని గండి పోశమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు దర్శించుకున్నారు. ఉగాది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం అన్న సమారాధన నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్ సీపీ మండల గౌరవాధ్యక్షుడు గన్నమని వీరవెంకట్రాజు, గోలి శ్రీనివాసరావు, గోరిజాల పేర్రాజు, పామెర్ల నగేష్, ముళ్లపూడి కాశీ విశ్వనాథ్, చిట్టూరి అన్నవరం, అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, ఆలయ కమిటీ చైర్మన్ గంధం శ్రీనివాస్, కాసాని దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కోటసత్తెమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

నిడదవోలు రూరల్: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో ఉన్న కోటసత్తెమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు అప్పారావు శర్మ పర్యవేక్షణలో కోటసత్తెమ్మ అమ్మవారికి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని, తమ మొక్కులు తీర్చుకున్నారు. దర్శనాలు, ప్రసాదం, పూజా టిక్కెట్లు, ఫొటోల అమ్మకంతో రూ.1,54,653 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ, అసిస్టెంట్ కమిషనర్ వి.హరిసూర్యప్రకాష్ తెలిపారు.

చోడేశ్వరస్వామికి విశేష పూజలు


కొవ్వూరులో ఉమా చోడేశ్వరస్వామికి రుద్రాభిషేకాలు చేస్తున్న పండితులు

కొవ్వూరు: పట్టణంలో పాతూరులోని ఉమా చోడేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, బిల్వార్చన చేశారు. అమ్మవార్లకు శ్రీసూక్త విధానంలో సామూహిక కుంకుమ పూజలు, రుద్రహోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు దేవరకొండ సాయి ప్రసాద్, కొత్తవరపు భాను పూజా ఏర్పాట్లను పర్యవేక్షించారు. హైదరాబాద్‌కు చెందిన యనమండ్ర రమేష్‌బాబు, నాగలక్ష్మి దంపతులతో పూజా కార్యక్రమాలు కొనసాగాయి. కందుకూరి సుబ్రహ్మణ్యం, చవలి దుర్గాప్రసాద్, చిరవూరి సుబ్రహ్మణ్యం, చామర్తి విశ్వనాథ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పీఓ, ఏపీఓలకు శిక్షణ తరగతులు

నిడదవోలు : సాధారణ ఎన్నికల నేపథ్యంలో నిడదవోలు నియోజకవర్గంలో ఎన్నికల విధులు కేటాయించిన పోలింగ్ ఆఫీసర్లు (పీఓ), అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లు (ఏపీఓ)లకు ఈ నెల 15న సోమవారం తొలి విడత శిక్షణా తరగతులను సమిశ్రగూడెం గ్రామంలో వికాస్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్టు ఆర్‌ఓ ఆర్ వెంకటరమణ నాయక్ ఆదివారం ఇక్కడ తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు తప్పనిసరిగా శిక్షణ తరగతులకు హాజరు కావాలని కోరారు. పీఓ, ఏపీఓలకు ప్రత్యేక మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ నిర్వహిస్తారన్నారు. శిక్షణ సమయంలో పీఓ డైరీ, ఇతర మెటీరియల్ శిక్షణ కేంద్రం వద్ద అందజేస్తారన్నారు. నియోజకవర్గంలో మొత్తం 464 మంది పీఓ, ఏపీఓలకు శిక్షణ ఇస్తున్నట్టు ఆర్‌ఓ తెలిపారు.

వివాహిత అనుమానాస్పద మృతి


దువ్వాపు వెంకటలక్ష్మి మృతదేహం

కొవ్వూరు: దొమ్మేరు అనంతలక్ష్మి కాలనీకి చెందిన దువ్వాపు వెంకటలక్ష్మి(29) అనే వివాహిత మహిళ ఆదివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్టు పట్టణ సీఐ వి.జగదీశ్వరరావు తెలిపారు. ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందినట్టు ప్రాథమికంగా గుర్తించామన్నారు. మృతురాలి భర్త గణేష్ ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. గణేష్ మద్యానికి బానిస కావడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. ఇదే విషయమై తరచూ భార్యాభర్తలు తగవు పడేవారని ప్రాథమిక విచారణలో తేలిందని సీఐ తెలిపారు. ఆదివారం ఉదయం ఇద్దరి మధ్యా డ్వాక్రా వాయిదా సొమ్ము చెల్లించే విషయమై తగదా పడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన వెంకటలక్ష్మి ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకుంది. ఎంతసేపటికీ తలుపులు తీయకపోవడంతో గణేష్ గట్టిగా తలుపులు కొట్టాడు. ఆమె స్పందించకపోవడంతో స్థానికులు, బంధువుల సహకారంతో తలుపులు పగులగొట్టి చూడగా, వెంకటలక్ష్మి మృతదేహం ఫ్యాన్‌కు వేలాడుతుండడాన్ని గుర్తించారు. పట్టణ సీఐ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం కొవ్వూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.


ఇందిరానగర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడి కుమారుడు వరుణ్‌సాయి


నల్లజర్లలో చలివేంద్రం ప్రారంభించిన సీఐ దుర్గాప్రసాద్, డీటీ కిశోర్‌కుమార్ తదితరులు


దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ దుర్గారావు


తాడిమళ్లలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి


వేగేశ్వరపురంలో యూత్‌కు వాలీబాల్ కిట్లను అందిస్తున్న డీఎస్పీ, ఎస్సై తదితరులు

అణగారిన వర్గాల ఆశాజ్యోతి


గోపాలపురంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎస్సై సతీష్‌కుమార్


యర్నగూడెం కార్యాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి తానేటి వనిత, గన్నమని వెంకటేశ్వరరావు


చాగల్లులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు


నిడదవోలు చర్చిపేటలో అంబేడ్కర్ విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడు, దళిత నాయకులు

- వాడవాడలా అంబేడ్కర్ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన హోం మంత్రి తానేటి వనిత

కొవ్వూరు: అణగారిన బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి, వారి అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు కొనియాడారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ సెంటర్, మెరకవీధి, శ్రీరామకాలనీ, బ్రిడ్జిపేటల్లోని ఆయన విగ్రహాలకు వెంకట్రావు, ఇతర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ కల్పించిన రిజర్వేషన్ల వల్లే తనలాంటి ఎంతో మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు కాగలిగారన్నారు. అంబేడ్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. దేశం గర్వించ దగిన విధంగా విజయవాడలో రూ.5 వేల కోట్లతో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం నెలకొల్పారన్నారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమారి, మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభిరామారావు, శ్రీరామ సొసైటీ అధ్యక్షుడు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, కవల నాగేశ్వరరావు, కంఠమణి రమేష్‌బాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు ఏలూరి విజయలక్ష్మి, బావన రాజేష్, ముదునూరి నాగరాజు, సూర్ల నగేష్, బందెల సువర్ణ రాజు, గుబతాల సురేష్, మాసా ఆనంద్, తరిపే బంగారయ్య, ముంగమూరి నాగమణి, పిక్కి శ్రీనివాస్, గంగాధర నాగేశ్వరరావు, నేలపాటి నాగేశ్వరరావు, చొప్పా అప్పలనాయుడు, అన్నవరం పాల్గొన్నారు.

చాగల్లు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగు జాడల్లో యువత ముందుకు నడవాలని వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. చాగల్లులో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. చాగల్లులో ఎస్సీ కాలనీలో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల గౌరవాధ్యక్షుడు జుట్టా కొండలరావు, అధ్యక్షుడు చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, జాలెం వెంకట్రావు, ఉయ్యూరి జోషిబాబు, ఎంపీటీసీ ఉన్నమట్ల విజయకుమారి, చీలి ప్రసాద్, యూత్ సభ్యులు, నవోదయ యంగ్‌మెన్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. చాగల్లులో ప్రధాన కూడలి, బ్రాహ్మణగూడెంలో ఎస్సీ ఏరియా, దారవరం, చిక్కాల, ఊనగట్ల, మార్కొండపాడు, చంద్రవరం, మల్లవరం, గౌరిపల్లి, కలవలపల్లి, నెలటూరు, నందింగంపాడు, కుంకుడిమిల్లిలో అంబేడ్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దళితుల ఆశాజ్యోతి : మంత్రి వనిత

దేవరపల్లి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ దళితుల ఆశాజ్యోతి అని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత కొనియాడారు. అంబేడ్కర్ జయంతి వేడుకలను మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. యర్నగూడెంలో క్యాంపు కార్యాలయం వద్ద మంత్రి వనిత ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. మంత్రి వనిత మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పరిశీలకుడు గన్నమని వెంకటేశ్వరరావు(జీవీ), ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, దేవరపల్లి, గోపాలపురం మండలాల ఎంపీపీలు కేవీకే దుర్గారావు, ఉండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యులు పొట్టి స్వర్ణలత, కాకులపాటి లలిత, మండలాల పార్టీ కన్వీనర్లు కూచిపూడి సతీష్, గగ్గర శ్రీనివాస్, ప్రతాపనేని వాసుబాబు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, ద్వారకాతిరుమల శ్రీవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు తొమ్మండ్రు రమేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ కేవీకే దుర్గారావు నివాళులర్పించారు.

ఆయన జీవితం స్ఫూర్తిదాయకం

నల్లజర్ల: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని వక్తలు అన్నారు. నల్లజర్లలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఐ దుర్గాప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ కిశోర్‌కుమార్ పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ న్యాయవాదిగా, గొప్ప విజ్ఞానవంతుడిగా పేదల హక్కుల కోసం పోరాడిన యోధుడన్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన మంచి నీటి చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. సర్పంచ్ పల్లిజ్యోతి, అంబేడ్కర్ యూత్ వ్యవస్థాపకుడు బొందల శ్రీనివాసరావు, గుడే రాంబాబు, పల్లి సుబ్బారావు, గుడే వెంకట సుబ్బారావు, గారపాటి బాబి, రాజశేఖర్, వినోద్‌కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

పోతవరంలో..

పోతవరంలో జరిగిన అంబేడ్కర్ జయంతిలో సర్పంచ్ నూతికుర్తి లక్ష్మణరావు, ఎంపీటీసీ చిడిపి చింతయ్య, ముప్పిడి వెంకటరత్నం, కె.గోతియ్య, పెనుమాక కృష్ణారావు, యోహాను పాల్గొన్నారు. జగన్నాథపురంలో సర్పంచ్ రామశ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య ప్రదాత

నిడదవోలు రూరల్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ, ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడవాలని ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని నిడదవోలు మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడిమళ్లలో అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యే కుమారుడు వరుణ్‌సాయి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అయినీడి పల్లారావు, సర్పంచ్ బయ్యే రాధారాణి, స్థానిక పార్టీ నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. సమిశ్రగూడెంలో అంబేడ్కర్ ఉత్సవ కమిటీ, ఆదర్శ, జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి నివాళులర్పించారు. కోరుమామిడిలో అంబేడ్కర్ విగ్రహానికి జైభీమ్ యూత్ సభ్యులు, అట్లపాడులో జెడ్పీటీసీ కొయ్యే సూరిబాబు శ్రద్ధాంజలి ఘటించారు. గ్రామ పంచాయతీల్లో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చదువు కోసం కృషి

తాళ్లపూడి: అందరూ విద్యావంతులు కావాలని అంబేడ్కర్ ఆనాడు పిలుపునిచ్చారని, నేడు జగనన్న పేదవాడి చదువు కోసం ఇంగ్లిష్ మీడియం విద్యను ప్రవేశపెట్టారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. మండలంలో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్ల ఆయన పాల్గొన్నారు. తాళ్లపూడి, ప్రక్కిలంక, అన్నదేవరపేట తదితర గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, నాయకులు యాళ్ల బాబురావు, పిట్టా శ్రీనివాస్, వి.శ్రీనివాస్, నూతంగి సురేష్, నాని, విజయరాజు పాల్గొన్నారు.

ఆదర్శంగా తీసుకోవాలి

ప్రపంచ మేధావి అంబేడ్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని కొవ్వూరు డీఎస్పీ కేసీహెచ్ రామారావు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేగేశ్వరపురం, తాళ్లపూడి, ప్రక్కిలంక, అన్నదేవరపేట, గజ్జరం, పెద్దేవం, తిరుగుడుమెట్ట , తాడిపూడి తదితర గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీఓ కార్యాలయంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు పాల్గొన్నారు. వేగేశ్వరపురంలో నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో వేగేశ్వరపురం, బల్లిపాడు యూత్‌కు వాలీబాల్, షటిల్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై టి.శ్యామ్‌సుందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ప్రక్కిలంకలో, అన్నదేవరపేటల్లో జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. పెద్దేవంలో సమతా యూత్ నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, వైఎస్సార్ సీపీ నాయకులు తోట రామకృష్ణ పాల్గొన్నారు. మలకపల్లిలో డీఎస్ఎఫ్ యూత్ ఆధ్వర్యంలో, పోచవరం, తాడిపూడి తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. తాళ్లపూడిలోని గాయత్రీ యోగా కేంద్రంలో విద్యార్థులకు యోగా గురువు నక్కా వెంకటేశ్వరరావు బహుమతులు అందజేశారు.

ప్రపంచం గర్వించే మేధావి

గోపాలపురం: ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని గోపాలపురం ఎస్సై కర్రి సతీష్ కుమార్ అన్నారు. స్థానిక పెద్దగూడెం నవచైతన్య అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్‌కుమార్ మాట్లాడుతూ భావితరాలకు అంబేడ్కర్ జీవిత చరిత్రను పూర్తి స్థాయిలో అందించాలని చెప్పారు. వివిధ గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు.

నిడదవోలు: నియోజకవర్గంలో వాడవాడలా డాక్టర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. చర్చిపేటలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేబినెట్‌లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు మంత్రి పదవులిచ్చి సామాజిక న్యాయం చేశారన్నారు. పట్టణంలో ఎంవీనగర్, సుబ్బరాజుపేట, తీరుగూడెం, ఇందిరానగర్, బసివిరెడ్డిపేట, లింగంపల్లి ప్రాంతాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే శ్రీనివాసనాయుడి కుమారుడు వరుణ్‌సాయి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు యలడాడ బాలరాజు, గంగల వెంకటలక్ష్మి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గుర్రం జేమ్స్, ఉసురుమర్తి సూరి, కౌన్సిలర్లు ఉసురుమర్తి జాన్‌బాబు, గుర్రం శాంతిశ్రీ, దాకే అనిల్‌కుమార్, మానుపాటి లక్ష్మి, పువ్వల రతీదేవి, గోపిరెడ్డి శ్రీనివాస్, ఆరుగొళ్ల వెంకటేశ్వరరావు, దిరిసిన రామచంద్రరావు, ఉర్ల హరికృష్ణ, అప్సర్‌జానీ పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను అందరూ పాటించాలి

పెరవలి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా అజ్జరంలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం అజ్జరం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు భాస్కరరెడ్డి నూతనంగా ప్రారంభించిన ఇత్తడి పరిశ్రమను సందర్శించారు. కాకరపర్రులో అయ్యప్ప స్వామి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ ఇదే గ్రామాన్ని మోడల్ విలేజీగా గుర్తించి, రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, జెడ్పీటీసీ కొమ్మిశెట్టి రామాంజని, సర్పంచ్‌లు గొర్లపాటి నాగసుధ, గుబ్బల ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

సామాజిక సమానత్వానికి కృషి

ఉండ్రాజవరం: ఆర్థిక, సామాజిక రంగాల్లో సమానత్వం కోసం డాక్టర్ అంబేడ్కర్ విశేష కృషి చేశారని పలువురు వక్తలు అన్నారు. అంబేడ్కర్ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఉండ్రాజవరంలో అంబేడ్కర్ కల్చరల్ యూనియన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, మాజీ సర్పంచ్ గన్నమని వెంకటసుబ్రహ్మణ్యం బహుమతులు అందజేశారు. సర్పంచ్ మెండే వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు గుత్తికొండ కృష్ణారావు, ఆకెళ్ల శ్రీనివాసు, సత్యవాడలో సర్పంచ్ ఇందుకూరి దేవీభార్గవి, పాలంగిలో సర్పంచ్ శ్రీనివాసు, సొసైటీ అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, పాలాటి శరత్‌బాబు, కాల్దారిలో వైస్ ఎంపీపీ చెట్టే నవీన్, వడ్లూరులో మండల జేసీఎస్ కన్వీనర్ కఠారి సిద్ధార్థరాజు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులర్పించారు.

విజయోత్సవ వేడుకగా నామినేషన్ దాఖలు


యర్నగూడెంలో పార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తానేటి వనిత

హోం మంత్రి తానేటి వనిత

దేవరపల్లి: నామినేషన్ దాఖలుకు ఈ నెల 19న నిర్వహిస్తున్న కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత కోరారు. ఆదివారం సాయంత్రం యర్నగూడెంలోని తన కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయి నాయకుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. 19న ఉదయం 10.45 గంటలకు గోపాలపురం తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తున్నట్టు తెలిపారు. ఉదయం 8 గంటలకు అందరూ యర్నగూడెం క్యాంపు కార్యాలయానికి చేరుకోవాలన్నారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా గోపాలపురం వైఎస్సార్ జంక్షన్‌కు చేరుకుని, అక్కడ వైఎస్సార్‌కు నివాళులర్పిస్తామని చెప్పారు. యర్నగూడెం నుంచి గోపాలపురం వరకు జరిగే ర్యాలీ విజయోత్సవ కార్యక్రమంగా ఉండాలన్నారు. ప్రతి గ్రామం నుంచి జనం నామినేషన్ కార్యక్రమానికి ఉప్పెనలా కదలిరావాలని కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న బస్సు యాత్రకు రోజురోజుకూ ప్రజాదరణ పెరుగుతోందని చెప్పారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసే వరకూ ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిశీలకుడు గన్నమని వెంకటేశ్వరరావు(జీవీ) మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, ఎంపీపీలు ఉండవల్లి సత్యనారాయణ, కేవీకే దుర్గారావు, జెడ్పీటీసీ సభ్యులు కాకులపాటి లలిత, పొట్టి స్వర్ణలత, రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, పార్టీ మండల కన్వీనర్లు కూచిపూడి సతీష్, గగ్గర శ్రీనివాస్, ప్రతాపనేని వాసు బాబు, జిల్లా అధికార ప్రతినిధి ఎస్‌కే వల్లీ, జిల్లా గ్రామ సచివాలయాల కన్వీనర్ కారుమంచి రమేష్, మండల మహిళా కన్వీనర్ కడలి హైమావతి, ద్వారకా తిరుమల శ్రీవారి ట్రస్ట్‌బోర్డు సభ్యుడు తొమ్మండ్రు రమేష్, నియోజకవర్గ అధికార ప్రతినిధి గడా జగదీష్, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పోతుల కనకరాజు, పలువురు నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మహిళా కన్వీనర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశాం.. ఆదరించండి

అట్లపాడులో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు ప్రచారం


అట్లపాడులో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నిడదవోలు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామని వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు తెలిపారు. అట్లపాడు గ్రామంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు కరపత్రాలు అందజేసి, ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశామన్నారు. గ్రామాల్లో తాగునీరు, సీసీ రోడ్లు, జగనన్న కాలనీల నిర్మాణానికి కృషి చేశామన్నారు. నవరత్నాల పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే రావాలన్నారు. చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను గుర్తుంచుకుని రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, జెడ్పీటీసీ కొయ్యే సూరిబాబు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కాలాబత్తుల సుజాత, ఎంపీటీసీ సభ్యురాలు కోపల్లె అనంతలక్ష్మి సత్యవతి, మాజీ ఎంపీపీ మన్యం సూరిబాబు, సొసైటీ అధ్యక్షుడు గజ్జరపు శ్రీరమేష్, పార్టీ గ్రామ అధ్యక్షుడు తమ్మారావు, నాయకులు కొయ్యే నరేష్‌బాబు, కోపల్లె సత్యనారాయణ, గారపాటి రాజు, తిరుమళ్ల మునేశ్వరరావు, రామారావు, రేపల్లి సత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, గృహసారథులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓటు వేయండి

నిడదవోలు నియోజక వర్గాన్ని గత ఐదేళ్లలో అవినీతి రహిత పాలన సాగిస్తూ అభివృద్ధి, సంక్షేమం అందించిన జి శ్రీనివాస్‌నాయుడుని మరోసారి ఆదరించాలని ఆయన కుమారుడు జి వరుణ్‌సాయి కోరారు. పెరవలి మండలం మల్లేశ్వరంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు. టీడీపీ కూటమికి ఓటు వేస్తే సంక్షేమం పథకాలకు తిలోదకాలు ఇస్తారని హెచ్చరించారు. దోచుకోవటానికి, దాచుకోవటానికి విపక్ష నాయకులు సిద్ధమయ్యారనే విషయం ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో మరోసారి ఆదరించి తన తండ్రిని గెలిపించాలని, చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. పార్టీ నాయకుడు బొలిశెట్టి పట్టాభి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

18న నామినేషన్ దాఖలు చేస్తా

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు

కొవ్వూరు: వైఎస్సార్ సీపీ కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా ఈ నెల 18వ తేదీ ఉదయం 11.04 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నట్టు ఎమ్మెల్యే తలారి వెంకట్రావు వెల్లడించారు. పట్టణంలో లిటరరీ క్లబ్ కల్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ ప్రక్రియకు నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున నాయకులంతా సమష్టిగా పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. రానున్న ఇరవై రోజుల పాటు గ్రామాల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. గడచిన ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు ఎస్.రాజీవ్‌కృష్ణ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఆయా మండల పార్టీ అధ్యక్షులు.. నాయకులను సమన్వయపరుచుకోవాలని చెప్పారు. రానున్న రోజుల్లో పార్టీ కోసం మరింత కష్టపడి పనిచేయాలని కోరారు. అంతకుముందు అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి, పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, అన్నదేవరపేట సొసైటీ అధ్యక్షుడు పోసిన శ్రీకృష్ణదేవరాయులు, పార్టీ మండల అధ్యక్షులు సుంకర సత్య నారాయణ, కాకర్ల వెంకటేశ్వరరావు, చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ బొంతా వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


కొవ్వూరులో పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు